

# నవభూమి
## తెలంగాణ
అనుబంధం

15 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in




## జనసంద్రంగా ఖైరతాబాద్

**ఖైరతాబాద్-నవభూమిప్రతినిధి:** ఖైరతాబాద్‌లోని మహాగణపతిని దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తారు. సెలవురోజు కావడం తో నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి తరలిరావ డంతో ఖైరతాబాద్ పరిసరాలు జనసం ద్రంగా మారాయి. ఈ ఒక్కరోజే నాలుగున్నర నుంచి ఐదు లక్షలు మంది దర్శించుకు న్నట్లు పోలీసులు తెలిపారు. మహాగపతి నిమజ్జనం ఏర్పాట్లు 16న ఉదయం నుంచే చేయనున్నారు. ఆ రోజు రాత్రి భారీ ట్రాలీపైకి విగ్రహాన్ని ఎక్కించి 17న ఉదయం 6.30 గంటలకు శోభాయాత్ర ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నెల 17న గణేష్ నిమజ్జనం కోసం పోలీసు శాఖ, జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకూ ఊరేగింపు మార్గంలో ఎక్క డా ఆటంకాల్లేకుండా 25 వేల మంది పోలీసులు మోహరించారు.

# నాలుక కోస్తాం

## సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకోం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు జగ్గారెడ్డి
- కండువాలు కప్పే సంస్కృతి ప్రారంభించింది బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి ఎంపీ ఎమ్మెల్యేలను తీసుకున్నప్పుడేమైనాయి ఎథిక్స్?
- హరీష్‌రావును ఎలుగుబట్టి కరిచినట్లుంది.. పిచ్చెత్తినట్టు ప్రవర్తిస్తున్నాడు



**ఖైరతాబాద్ 14, సెప్టెంబర్ (నవభూమి ప్రతినిధి):** రాజకీయాలలో ప్రత్యర్థులపై గెలుపు సాధించాలని ఎవరైనా కోరుకుంటాం, నా రాజకీయ ప్రత్యర్థి నా పై దాడి చేస్తే చూస్తూ ఊరుకోలేను ఖచ్చితంగా తిరిగి దాడి చేస్తా అదే రాజనీతి అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు జగ్గారెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డిని రాజకీయంగా నాశనం చేయాలని చూస్తే కేసీఆర్ను ఆయన వదిలిపెట్టడని, రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం, ప్రజలకు సేవ చేయవలసిన అవసరం ఉంది కాబట్టి కెసిఆర్ లాంటి రాజకీయ ప్రత్యర్థులను కచ్చితంగా అంతు చూస్తాడని జగ్గారెడ్డి సవాల్ విసిరారు. శనివారం గాంధీభవన్ల జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ మా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఎంతటివారికైనా తగిన శాస్తి తప్పదని అది కేటీఆర్ కావచ్చు కేసిఆర్ కావచ్చు, నోటికొచ్చినట్టు సీఎంను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని నాలుక కోస్తామని హెచ్చరించారు. అధికారంలో లేక కేసీఆర్ కేటీఆర్ లకు పిచ్చి ముదిరినట్టుంది కానీ కాంగ్రెస్ నాయకులు కాదు పార్టీ శ్రేణులే సీఎం రేవంత్ రెడ్డి పై ఈగ వాలిన సహించరని జగ్గారెడ్డి హెచ్చరించారు. హరీష్ రావును ఎలుగుబంటి కరిచినట్టు ఉందని జగ్గారెడ్డి ఎద్దేవ చేశారు. నగరంలో ప్రతిష్టాత్మకంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు గణేష్ భక్తుల ఆనందోత్సాహాలపై నీళ్లు జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గణేష్ భక్తులంతా నిమజ్జల కార్యక్రమాలతో సందడిగా ఉన్నారు బిఆరెస్ వాళ్లేమో ఏదో అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పోలీసులు భార్య పిల్లల్ని కూడా పట్టించుకోకుండా శాంతి భద్రతల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారు గణేష్ మండపంలో ఎక్కడ చూసినా మనకు పోలీసులు కనిపిస్తూనే ఉన్నారు అని జగ్గారెడ్డి వివరించారు. అధికారంలో లేకపోయేసరికి ఆంధ్రా వాళ్లపై ద్వేషం, తెలంగాణ ప్రజలపై ప్రేమ పుట్టుకొస్తున్నాయని ఇదంతా అధికార దాహం లో భాగమని హేళన చేశారు. ఆంధ్ర ఎమ్మెల్యేలను కండువాలు కప్పి పార్టీలోకి తీసుకున్నది మీ అయ్య కాదా? బిజెపితో కలిసి కాంగ్రెసును అనేకసార్లు టిఆర్ఎస్ వెన్నుపోటు పొడిచిందని అయినప్పటికీ ప్రజలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని ప్రజల కోసం కానుకగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ గా అధికారం ఇచ్చారని తెలియజేశారు. 2014 18 మధ్య నలుగురు ఎంపీలు 25 మంది ఎమ్మెల్యేలను గులాబీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్న విషయం కెసిఆర్ ఎలా మర్చిపోయాడని ఇప్పుడు నీతులు వల్లించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఇదే అనిపిస్తుందని జగ్గారెడ్డి ఎద్దేవ చేశారు.

ఆంధ్ర ఎంఎల్ఏ లను పార్టీలోకి తీసుకున్నది మీరే, చేపల పులుసు తిన్నది మీరే, ఆంధ్రోళ్ల కి టికెట్ ఇచ్చింది మీరే, ఒక్కసారి అధికారం దూరమయ్యేసరికి వాళ్లకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు.



## రేవంత్ రెడ్డి వెంట్రుక కూడా
# పీకలేడు

- చిట్టి నాయుడు.. బుల్లబ్బాయి.. అంటూ ఎద్దేవా
- తన బూతు పురాణాన్ని పునరుద్ఘాటించిన కేటీఆర్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట్రుక కూడా పీకలేడని ఆయనతో ఏమీ కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యానించాడు. రేవంత్ రెడ్డి చిట్టి నాయుడు.. బుల్లబ్బాయి.. లాంటోడు అంటూ ఎద్దేవా చేశాడు. అమెరికా నుండి వచ్చిన కేటీఆర్ శనివారం కొండాపూర్ లోని కోళ్ల లగ్జూరియా గేటెడ్ కమ్యూనిటీలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విల్లా వద్దకు చేరుకుని మీడియాతో మాట్లాడారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాంగ్రెస్ విధానాలు వచ్చి ఆ పార్టీలో చేరానని చెప్పుకుని నిన్న మొన్నటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెపుతున్నాడని, పదవీ గండం తప్పించుకోవడానికే కొత్త రాగం ఎత్తుకున్నాడని విమర్శించారు. ఇంతకు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించాడు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు అసలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఎమ్మెల్యే గాంధీ ఫ్యాక్షన్ సినిమా స్టైల్లో కార్ల పక్కన వేలాడుకుంటూ వందమంది రౌడీలను వెంటబెట్టుకుని మా పార్టీ ఎమ్మెల్యేపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇంటిపై దాడి చేశారని, బెడ్ రూమ్ అద్దాలు పగలగొట్టారని ఎవరికైనా ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తాడా లేక గాంధీ బాధ్యతా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చేతకాని దద్దమ్మ, పనికిమాలిన ముఖ్యమంత్రి అంటూ కేటీఆర్ పునరుద్ఘాటించాడు. చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రులను ఎదుర్కొన్నామని, నీ లెక్కెంత అంటూ కేటీఆర్ విమర్శించారు. మీడియా సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్త, మాజీ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, రోజా, ఉన్నారు.

## సాఫ్ట్ వేర్ కంపెని ప్రారంభం
2



# గణేష్ మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ



**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం గారెపల్లి లో కొట్టే ప్రభాకర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం సాయంత్రం మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపాలతో అలంకరణ చేశారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.గణపతి నవరాత్రుల్లో ఎనిమిదవ రోజు భక్తులు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కొట్టే ప్రభాకర్,గోనె మహేష్,జనార్ధన్,రాజయ్య, చీమల వెంకటస్వామి,హెూటల్ రామన్న,చీమల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేషుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

## వినాయక మండపంలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారం యాదయ్య గౌడ్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** విగ్నేషుని దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, గ్రామంలో ప్రజలందరూ బాగుండాలని వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారం యాదయ్య గౌడ్ తెలిపారు. శనివారం ఈమెరకు బాలనగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామంలోని గాంధీనగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపంలో యాదయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బక్క శ్రీశైలం, మంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిధిలోని సింగరేణి కార్మికులకు,మున్సిపాలిటీ హెచ్ఆర్ఏ చెల్లించాలి

**(రామకృష్ణా పూర్ సెప్టెంబర్14 నవభూమి)** పట్టణ పరిధిలోని సింగరేణి కార్మికులకు మున్సిపాలిటీ హెచ్ఆర్ఏ చెల్లించాలని ఏరియా సిహెచ్ పి గని హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిహెచ్ పి గని లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ యేండ్ల గడుస్తున్నా ఈ చిన్న సమస్యనుకూడా తీర్చలేక పోవడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకే చెల్లిందని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఏరియర్స్ తో సహా పట్టణ పరిదిలోని సింగరేణి కార్మికులకు మున్సిపాలిటీ హెచ్ఆర్ఏ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే సిహెచ్ పి గని లో హౌస్ కీపింగ్ కొరకు గతంలో నలుగురు మహిళాకార్మికులు ఉండగా ప్రస్తుతం ఇద్దరు కార్మికురాల్లనే నియమించడం శోచనీయమని అన్నారు.వెంటనే నలుగురు హౌస్ కీపింగ్ కార్మికురాల్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రశ్రీనివాసరెడ్డి,చొప్పరిరామస్వామి , మల్లేశం , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో భజనలు,సంకీర్తనలు







**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఎనిమిది రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.శనివారం రోజున కాటారం భక్తాన్జనేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు, 24 గంటల భజన, ఏకాహాం,కీర్తనలు చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ప్రతి రోజు మధ్యాహ్నం ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు.నవరాత్రుల్లో బాగంగా ఎనిమిదవ రోజు గారెపల్లి గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు నిర్వహించి,పల్నాటి రాజయ్య దంపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు.ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తీయబడునని కమిటీ సభ్యులు తెలిపారు.రుసుం 10/- చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసు కోగలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా 24 గంటల భజన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించి,ఎకాహం భజన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. చింతకాని క్రాస్ గణేష్ నగర్ గణపతి మండపం వద్ద ఉత్సవ కమిటీ, భజన మండలి ఆధ్వర్యంలో 24 గంటల భజన, కీర్తనలు, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కాటారం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ధన్వాడ గ్రామంలో కాపు వాడ గణపతి మండపం వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు నిర్వహించారు.

ఎనిమిదవ రోజు గణపతి పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.కొందంపేట లోని శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు సంకీర్తనలు చేశారు.స్వామి వారి మండపం ముందు దీపాలతో అలంకరణ చేశారు.

# మంథనిలో సాఫ్ట్ వేర్ కంపెని ప్రారంభం

- ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- త్వరలో స్కిల్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు











**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదుకు దీటుగా మంథని ప్రాంతంలో సాఫ్ట్ వేర్ రంగంతో పాటు పలు పరిశ్రమలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని మంథని శాసనసభ్యులు,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం నాడు మంథని పట్టణంలో తొలి సాఫ్ట్వేర్ కంపెనీని ఆయన ప్రారంభించారు. మారుమూల మంథని నియోజక వర్గంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించడమే లక్ష్యంగా, రాష్ట్ర ఐటీ పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంథని పట్టణంలో గోదావరిఖని రోడ్డుకు గల గిట్లస్ హబ్ వద్ద శనివారం హైదరాబాద్ కు చెందిన సెంట్ లేయన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని మారుమూల ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమని, రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు, కంపెనీలు రానున్నాయని,వాటితో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందు కెళుతుందని, నిరుద్యోగుల బాధలు తొలగుతాయని అన్నారు. మరి కొన్ని రోజులలో స్కిల్ యూనివర్సిటీని మన ప్రాంతంలో స్థాపించి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి పూర్తి అవగాహన కల్పిస్తూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

## పూజ,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్ఐ



**చొప్పదండి, సెప్టెంబర్ 14 (నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వినాయక మండపం వద్ద శనివారం నిర్వహించిన పూజ,అన్నదాన కార్యక్రమాల్లో ఎస్ ఐ గొల్లపల్లి అనూష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి ,రామచంద్రం ,బద్దం శశిధర్ రెడ్డి , కళ్లెం నవీన్ కుమార్, జాగిరి సాగర్ , ముత్యాల నిఖిల్ రెడ్డి , కట్ల రాజీవ్, బూరుగు శ్రీకాంత్ , పవుడాలసతీష్ , ఎలుగు మహేష్, రవళి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తిపై కేసు నమోదు

**చొప్పదండి,సెప్టెంబర్14(నవభూమి):** పోలీసుల విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ అనూష తెలిపారు. వివరాల్లోకి వెళితే డయల్ 100 కి ఒక వ్యక్తి ఫోన్ చేసి వాళ్ళ గుమ్లా పూర్ గ్రామంలో ముగ్గురు అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారని శనివారం రాత్రి 1:30 కి కాల్ చేశారు. వెంటనే హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, హెూమ్ గార్డ్ ఎల్లయ్య గుమ్లాపూర్ వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు ఎదురయ్యారు. వారిని విచారించగా తాము రాగంపేట గ్రామస్తులమని మోటార్ సైకిల్ లో పెట్రోల్ అయిపోగా గుమ్లాపూర్ లో పెట్టి చొప్పదండికి నడుచుకుంటూవస్తున్నామని తెలిపారు. అనుమానిత వ్యక్తులు దొంగలు కారని వాళ్ళ బైక్ పెట్రోల్ అయిపోతే నడుచుకుంటూ వెళ్తున్నారని బండి అప్పగించాలని పోలీసులు గుమ్లపూర్ గ్రామస్తులను కోరారు. అయితే కోలాపురి విజయ్ అనే వ్యక్తి పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ నెట్టివేస్తూ గొడవ చేసి పోలీసు విధులకు ఆటంకం కల్పించినాడు. దీంతో హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ ఫిర్యాదు మేరకు కోలపురి విజయ్ మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వివరించారు.

## గుంతలను పూడ్చిన దుర్గయ్య



**చొప్పదండి,సెప్టెంబర్ 14 (నవభూమి):** ఈనెల 16న నవరాత్రులు పూర్తిచేసుకొని గణేష్లను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో చొప్పదండి పట్టణంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను సమాజ సేవకుడు వడ్లూరి దుర్గయ్య పూడ్చి వేశారు. వాహనాలకు ఎలాంటి కుదుపులు లేకుండా ముందస్తుగా గుంతలను పూడ్చిన సామాజిక స్పృహ కలిగిన సేవకుడు దుర్గయ్యను పలువురు అభినందించారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ

**చొప్పదండి,సెప్టెంబర్14(నవభూమి):** చొప్పదండి పాత బస్టాండ్ వినాయక మండపంలో శనివారం స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి ,రామచంద్రం ,బద్దం శశిధర్ రెడ్డి , కళ్లెం నవీన్ కుమార్, జాగిరి సాగర్ , ముత్యాల నిఖిల్ రెడ్డి , కట్ల రాజీవ్, బూరుగు శ్రీకాంత్ , పవుడాలసతీష్ , ఎలుగు మహేష్ రవళి పాల్గొన్నారు.



# 22న చలో రామయంపేట్ విజయవంతం చేద్దాం!

- ముదిరాజ్‌లను బిసి డి నుండి ఏకు మార్చాలి
- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్

**మెదక్ ప్రతినిధి నవభూమి:** ముదిరాజ్ ల వర్గీకరణ లో ముదిరాజ్ లను బి నుండి ఏ కు మార్చాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ముదిరాజు లకు బిసి డి నుండి బిసి ఏ కు మార్చాలని నివేదించిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో నెల 22న చలో రామయంపేట్ పిలుపునిచ్చామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ముదిరాజ్ ముఖ్య సమావేశాని కులస్తులు తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈ22న రామాయంపేట పట్టణ కేంద్రంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుండి పట్టణ కేంద్రాల



నుండి ముదిరాజ్ కులస్తులు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి మేధావులు, డాక్టర్లు ప్రజాప్రతినిధులు మహిళాలు యువత కార్యవర్గ సభ్యులకు సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ నరేందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి,పట్టణ కార్యదర్శి సంతోష్ ,పట్టణ ఉపాధ్యక్షులు గోవింద్ రాజ్, ఆది సురేందర్, సాలమ్మ, సురేష్, బండి గోపాల్, సుధాకర్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వరద నిధుల ముళ్ళే ఇప్పింద్రు

- వరద బాధితుల ఎకౌంట్లో పడిన డబ్బులు
- ప్రతి కుటుంబానికి 16,500
- పశువులు, గొర్లు కొట్టుకపోయిన వారి అకౌంట్లో కూడా డబ్బులు జమ

నవభూమి వార్తకు స్పందన

**మద్దినేని గుట్టయ్య / మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** ఈనెల మూడో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితుల ప్రాంతాలతో పాటు వరద బాధితులతో నేరుగా మాట్లాడిన అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇల్లు కోల్పోయిన పూర్తిగా నష్టపోయిన బాధితులకు తక్షణ సాయంగా అందజేయాలని ఐదు కోట్లు విడుదల చేసిన విషయం విధితమే. కానీసీఎం ప్రకటించిన ఆ నిధులు బాధితుల చెంతకు చేరకపోవడంతో ఈనెల 13వ తేదీన అంటే శుక్రవారం నవ భూమి పత్రికలో %--% వరద నిధుల ముల్లె ఇప్పలేదు %--% ఇన్చార్జిమంత్రికి పట్టింలేదు అనే వార్త రావడంతో అధికారుల్లో కదిలిక పెరిగింది. దానికి కంటిన్యూస్ గానే పాపం సర్వం కోల్పోయిన రావిరాల అనే వార్త కూడా శనివారం ప్రచురితమైన విషయం విధితమే. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించింది. అప్పటికేజిల్లా యంత్రాంగం పూర్తిగా


వరద నిధుల ముళ్ళే ఇప్పలేదు

నిరాశ్రయులైన ఇల్లు కోల్పోయిన పశువులు గొర్రెలు మృతి చెందిన వారికి సంబంధించిన జాబితాను జిల్లా కలెక్టర్కు అందజేసి ఉన్నారు. దీంతో శనివారం తాము గుర్తించిన బాధితులు ఎకౌంట్లో ఒక్కొక్క కుటుంబానికి 16,500 చొప్పున వారి ఖాతాలో జమ అయ్యాయి. నవ భూమి పత్రికలో జిల్లాలోని బాధితులకు ప్రభుత్వ సహాయం అందడం లేదని విషయం వెలుగులోకి తేవడం వలనే ప్రభుత్వం స్పందించి తమ ఖాతాలో డబ్బులు వేశారని అందుకు నవ భూమి యాజమాన్యానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మరిపెడ మండలం, డోర్నకల్, నెల్లికుదురు మండలాల్లో వరద బీభత్సం వల్ల అనేక ఇండ్లలోకి నీరు చేరి సర్వం కోల్పోయిన వారికి, వరద తాకిడికి ఇల్లు పూర్తిగా కూలిపోయిన వారికి వారి వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. ఇంకా అట్లనే పంట నష్టపోయిన వారికి సంబంధించి కూడా ప్రభుత్వం ఆదుకుంటానని చెప్పిన మేరకు డబ్బులు ఇవ్వాలని భూములు కోల్పోయిన రైతులుకోరుతున్నారు.

# మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల ముఖ్య సమావేశం

**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల, తాడిచెర్ల మండలాల భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల ముఖ్య సమావేశం కాటారం మండల కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలు గురించి ఈ సమావేశంలో చర్చించారు.మంథని నియోజక వర్గంలో బీజేపీ పార్టీ సభ్యత్వాలు పెంచడానికి ప్రతి కార్యకర్త సైనికుల ముందుకు వచ్చి ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి,మంథని అసెంబ్లీ కన్వీనర్ మలక మోహన్ రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి,మచ్చగిరి రాము,క్యాతం వెంకటరమణ,రాజేంద్రప్రసాద్, ఐదు మండలాల బీజేపీ పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కార్య కర్తలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్ దుర్గం తిరుపతి



మాట్లాడుతూ ఈ ఐదు మండలాల్లో మండలానికి 40 వేల సభ్యత్వాలు చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది.ఈ ఐదు మండలాల్లో ఎస్సీ ఎస్టీ లను ఎక్కువగా సభ్యత్వాలు నమోదు చేయించి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి స్థానాలను గెలిపించుకోవాలని కోరడం జరిగింది

# సింగరేణిలో 4.0 నిర్వహణపై స్పెషల్ క్యాంపెయిన్

- సమీక్ష నిర్వహించిన డైరెక్టర్‌లు సత్యనారాయణరావు, డైరక్టర్ వెంకటేశ్వరరెడ్డి

**కొత్తగూడెం సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమము కొరకు ముందస్తు ప్రణాళిక లో భాగముగా ఈ నెల 16 నుండి 30 వరకు పరిశుభ్రం చేయవలసిన పరిసరాల ఎంపిక చేసే కార్యక్రమం కోసం, శనివారం సింగరేణి భవన్ నుండి డైరెక్టర్ (ఈఎం, ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు మరియు డైరక్టర్ (పి అండ్ పి పా) జి.వేంకటేశ్వర రెడ్డి అన్ని విభాగాల, ఏరియా ల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరెక్టర్ (ఈఎం, ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు మరియు డైరక్టర్ (పి అండ్ పి,పా) జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2 నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా అన్ని గనులు, డిపార్ట్మెంట్ల నందు ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ..

# 30 వేల రూపాయల వంట పాత్రల వితరణ



**చొప్పదండి, సెప్టెంబర్ 14(నవభూమి):** ఆర్ణకొండ కు చెందిన కళ్యాణపు శ్రీనివాస్ 30 వేల రూపాయల విలువగల వంట పాత్రలు శనివారం ఆర్నకొండ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘానికి అందించారు. శ్రీనివాస్ కు పద్మశాలి సంఘం తరఫున అధ్యక్షులు మచ్చ రమేష్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం కోసం సంఘం అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని దాతలు అందరు ముందుకు రావాలని మచ్చ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దూస రవి, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీనివాస్, కార్యదర్శి పొలు రవి, చిందం శ్రీనివాస్, దూస భూమయ్య, ఎనగందుల రాజేశం,గౌడ ఆనంద్, రుద్దుల మల్లేశం, ఎనగందుల వెంకటేశం, ఎన్నం రాజమౌళి, కొక్కుల రాజశేఖర్, దూస చంద్రమౌళి, సుంకనపల్లి రాజేశం పాల్గొన్నారు.

# దుర్గామాత ఆలయంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి-** మండలంలోని దుర్గామాత మందిరంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇదే చివరి రోజు కావడంతో గ్రామస్తులందరూ విగ్నేశ్వరుని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి నరసింహారెడ్డి మాటగోల్ల మల్లయ్య ఎం మహేష్ ఎం అరవింద్ ఎం అజయ్ పి గౌతం ఎం సాయి కిరణ్ వరుణ్ సందీప్ నవీన్ తదితరులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు

# గణేష్ నగర్‌లో కుంకుమ పూజ

**చొప్పదండి,సెప్టెంబర్14(నవభూమి):** చొప్పదండి పట్టణంలోని గణేశ్ నగర్ వినాయక మంటపంలో శనివారం మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు కొక్కుల రాంమోహన్, కొక్కుల రాంచంద్రం, గౌడ లక్ష్మయ్య, బాలి చంద్రమౌళి, చెటిపెల్లి అంజలి, కొక్కుల మమత, మంజుల, సిలగాని లలిత , గౌడ భారతి,లక్ష్మీ , వసంత, కస్తూరి తనూజ ,అను మల్ల ప్రమీల , రమ తదితరులు పాల్గొన్నారు .



# లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్





**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం దామరకుంట గ్రామ పంచాయతీ పరిధి లోని లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ,అంగన్వాడి సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ బొమ్మన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా తల్లులకు పిల్లల పోషణ, గర్భిణీ స్త్రీలు తీసు కోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు సూచించారు. గర్భవతులకు ఆకు కూరలు కూర గాయలు తింటే రక్తహీనతను నివారించ వచ్చునని అన్నారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన,మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆయా వస్తాబి,పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి భీమారం ఆధ్వర్యంలో

# ఘనంగా కుంకుమ పూజ వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 14 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని రావి చెట్టు కాలనీలో సాయిరాం యూత్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 49వ గణేష్ నవరాత్రి వార్షికోత్సవ మహోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రోజు కుంకుమ పూజ కార్యక్రమం, పుష్పాభీషేకం, అన్న ప్రసాద సామూహిక భోజన కార్యక్రమాలు నిర్వహించారు, మొట్ట మొదటిసారిగా 28 ఆగష్టు1976లో గ్రామపంచాయతి ప్రాంగణంలో గణపతిని ప్రతిష్టించామనీ శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు తిరుణగిరి కన్నయ్య తెలిపారు, అప్పట్లో గణపతి నవరాత్రి వేడుకల నిర్వహణకు చాలా కష్టపడాల్సి వచ్చింది అనీ,ఎన్ని అడ్డంకులు ఎదురయినా ఉత్సవాలు ఆపలేదనీ,ఈ రోజు 49 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందనీ వారు తెలిపారు,అప్పుడు ప్రారంభం అయినా వేడుకలు 49సంవత్సరాలుగా నిరంతరాయంగా నవరాత్రి ఉత్సవాలు జరపడం సంతోషంగా ఉంది అనీ స్వామి వారికి ప్రతి రోజు ప్రత్యేక పూజలు,భజన కార్యక్రమాలు నిర్వహించినున్నట్లు సాయిరాం యూత్ సభ్యులు తెలిపారు,యూత్ ఒక తరం నుండి మరోక తరానీకి భాద్యతగా ఈ ఉత్సవాలు



ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్నట్లు సాయిరాం యూత్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు, భీమారం మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడి పంటలతో వర్దిల్లాలనీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో సాయిరాం యూత్ ఉత్సవ సమితి సభ్యులు,భక్తులు,కాలనీ వాసులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

■ **విశ్వ హిందూ పరిషత్ నేత కృష్ణ**

**చొప్పదండి,సెప్టెంబర్14(నవభూమి):** ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సా మూహిక నిమజ్జనోత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వి జయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ కోరారు. చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో శనివారం సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే సోమవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందన్నారు. హిందూ సమైఖ్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్న%శీ% 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునీందర్,



నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దండె సత్యానందం, చెట్టిపెల్లి కిషన్, దండె మహేష్, చల్ల అనూష్, రొడ్డవేని రాజు, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, కొక్కుల ప్రణీత్, మామిడాల రమణ, పంజాల గంగయ్య, ఇప్పనపెల్లి కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాలకు డీజే సౌండ్‌కు అనుమతి లేదు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 14 (నవభూమి)** ఈ నెల 15,16,17 తారీకులలో జరిగే గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక మండపాల నిర్వాహక కమిటీ లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ శనివారం సామాజిక మాధ్యమాల వేదికగా ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రత్యేకంగా నిమజ్జన ప్రదర్శనల లో పెద్ద ఎత్తున సౌండ్ కాలుష్యం పెంచే డీ జే సౌండ్ కు హైకోర్టు ఆదేశానుసారం గా పోలీస్ అనుమతి లేదని ఎవరైన అతిక్రంచినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని



ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని మద్యం స్వీకరించి ప్రజలకు ఇబ్బంది కలిగించి,గొడవలకు ప్రేరేపిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలందరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# మొరంగపల్లి వాడవాడలో వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం

## పాల్గొన్న మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య డిసిసి కార్యదర్శి, మణయ్య మాజీ సర్పంచ్లు





**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి–** మోమిన్ పేట మండల పరిధిలోని మోడంగపల్లి గ్రామంలో శివాలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి రాజకీయాలకతీతంగా ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య ఆధ్వర్యంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు రాజకీయాలకతీతంగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఒగ్గు మల్లయ్య యాదవ్ ఒగ్గు లక్ష్మీ ఒగ్గు శివ కుమార్ యాదవ్ ఒగ్గు శిరీష ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మోమిన్ పేట మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి వడ్ల చంద్రయ్య సుధాకర్ రెడ్డి మొరంగాపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మారెడ్డి ఒగ్గు శ్రీశైలం యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాణయ్య గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్




**కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవలే మృతి చెందిన బోగిరి ప్రవళిక కుటుంబాన్ని పరామర్శించారు. పాగే మల్లయ్య అనారోగ్యము తో బాధ పడుతుండగ వారిని పరామర్శించడం జరిగింది.కోట రాజయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. నస్తురుపల్లి గ్రామానికి చెందిన మెరిజాల వెంటకయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించాడు.శంకరాంపల్లి గ్రామంలోని కందికొండ వైష్ణవి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.పోత శ్రావణ్ కంటి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వూర వెంకటేశ్వర్ రావు,గాలి సడువలి,మండల నాయకులు ఉప్పు సంతోష్,కొండపర్తి రవి, కొండ తిరుపతి,పొడేటి లింగయ్య,జక్కు శ్రావణ్, నస్తురుపల్లి మాజీ సర్పంచ్ నిట్టూరి శేఖర్, జాగరి మహేష్ ,తాటి రాజ్ కుమార్,పెద్ది లక్ష్మయ్య,పాగే రవికుమార్, కన్నీరు స్వామి,పాగే సమ్మయ్య,అజ్మీరా దేవ నాయక్,రజాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామంలో గణనాథుడికి ఘనంగా పూజ కార్యక్రమాలు

- నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, నూతన ఎస్సై రాణి







**వీపనగండ్ల సెప్టెంబర్ 15 నవభూమి** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో గణేష్ ఉత్సవాలు నవరాత్రుల సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆద్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వీపనగండ్ల నూతన ఎస్సై రాణి పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీధుల్లో చేరిన మొదటి రోజే కల్వరాల గ్రామానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించి గణ నాథుని ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన నూతన ఎస్సై రాణి కి వినాయక బృందం గ్రామ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ హుస్సేన్,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ జుర్రు నరసింహ, బుచ్చి రెడ్డి,చాకలి ఎల్లయ్య,రామన్ గౌడ్,సుధాకర్,భాస్కర్,స్వామి,రాముడు,నారాయణ,రాముడు, భరత్ చారి యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, చిన్నారులు, యువతి, యువకులు, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

- సమస్యలతో కాలనీవాసులు
- బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ వాల్దాస్ మల్లేష్ గౌడ్





**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా కొల్చారం మండలం బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జ్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిగుంతం గ్రామంలో ఎస్సీ కాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి రాగానే కాలనీవాసులు ఆహ్వానించి బిజెపి సభ్యత్వ నమోదుకు మేము సైతం అంటూ ముందుకు రావడం సంతోషంగా ఉందని ఇప్పటివరకు టిఆర్ఎస్ జెండా మోసం మోసపోయామని మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోని హామీలను అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని చెప్పి నేటికీ ఆ హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి మాటల గారడితో ప్రజలను మోసం చేశారని అన్నారు. ఎస్సీ కాలనీలో సుమారుగా 150 ఇళ్ల వరకు నివాస గృహాలు ఉన్నాయని అభివృద్ధి మాత్రం జరగలేదని కాలనీలో గత నాలుగు నెలలుగా నీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా శ్రేయస్సు కోరి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఉచిత బియ్యం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ యువజన పథకం, స్వచ్ఛభారత్, గ్రామ పంచాయతీల అభివృద్ధి, సిసి రోడ్లు తదితర పథకాలు ప్రజల ఎదుట కనిపించడంతో రోజురోజుకు బిజెపి ఆదరణ పెరగడంతో సభ్యత్వ నమోదుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, అరుణ్ గౌడ్,కృష్ణ ,మానయ, బిజెపి కార్యకర్తలు,మహేష్,సంగమేశ్వర, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, వార్డు మెంబర్లు ప్రేమయ్య,వార్డ్ మెంబర్ తుడుం శీను , వార్డ్ మెంబర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుకై పోరుబాట కరపత్రాలు ఆవిష్కరణ



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 14 నవభూమి)** రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని శనివారం పోరుబాట కరపత్రాలను సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు గంధం రవి, పెద్ద లచ్చన్న మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2007 నుండి కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం,కొత్త జీవోలను ఇవ్వకపోవడం వల్ల కార్మికుల వేతనాలు పని బారెడు వేతనం మూరెడువనే విధంగా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం సైతం 2022 జనవరిలో జీవో ముగిసిన ఇప్పటివరకు కొత్త జీవోను ఇవ్వలేదని అన్నారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన, తీర గెలిచిన తర్వాత కార్మికులకు మొండి చేయనే చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కనీస వేతనాలు జీవోలను విడుదల చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిక్, రైల్వే సైడ్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ఆఫీస్ రహదారికి సూచికల బోర్డులు ఏర్పాటు



కాటారం,సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి: కాటారం మండల కేంద్రం లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ప్రజలు,అధికారులు,నాయకులు వెళ్ళడానికి ఆఫీస్ చిరునామా తొందరగా అందరికీ తెలిసే విధంగా కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సబ్ కలెక్టర్ కార్యాలయ రహదారికి శనివారం మధ్యాహ్నం సూచికల బోర్డు లు ఏర్పాటు చేశారు.గారెపల్లి నుండి మంథని వెళ్లె రహదారి ప్రక్కన కాటారం వెళ్ళే రహదారి ప్రక్కన , కలెక్టర్ ఆఫీస్ ముందు, హై స్కూల్ దగ్గర సూచికలు బోర్డు లు ఏర్పాటు చేశారు.దీనితో సబ్ కలెక్టర్ కార్యాలయానికి పోయే వారికి ఈ సూచికల బోర్డు లు సౌకర్యవంతంగా ఉంటుంది.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

### అక్కంగారి నవ్య ఆంజ గౌడ్. స్వతంత్ర సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు





నర్సాపూర్ నవభూమి: కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గౌడ సంఘం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పురోహితులు సాంబశివశర్మ ఆధ్వర్యంలో అక్కంగారి నవ్య ఆంజనేయులు గౌడ్ దంపతులు గణనాథునికి శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్య లంబోదరుడికి సమర్పించారు. వాయుపుత్ర యువజన గౌడ యూత్ సంఘం సభ్యులకు గణేష్ విగ్రహ దాత నవ్య అంజా గౌడ్ దంపతులకు వరిగుంతం గౌడ సంఘ యువత సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా అక్కంగారి నవ్య ఆంజ గౌడ్ దంపతుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం యువజన నాయకులు ఉపేంద్ర గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శేఖర్ గౌడ్, బుచ్చ గౌడ్, మహేందర్ గౌడ్, రాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, సంతోష్, క్రాంతి కుమార్, లక్ష్మణ్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సాకేత్ గౌడ్, అజయ్ గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చర్లలో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద మహా అన్నదానం

చర్ల సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని రైస్ పేట ఆయిల్ బంక్ ఏరియాలో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలచే భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్

### కేటీఆర్‌తో కలిసి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరుల పరామర్శ



జడ్చర్ల నవభూమి ప్రతినిధి : సతీమణిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడలు పరామర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలోని లక్ష్మారెడ్డి ఇంటికి శనివారం కేటీఆర్ వెళ్లారు. అక్కడ లక్ష్మారెడ్డి సతీమణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడి ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి పిల్లలతో మాట్లాడుతూ తల్లి లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని లక్ష్మారెడ్డికి సూచించారు. కేటీఆర్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డిని పరామర్శించారు.

## జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన యువకుడు



మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 14( నవభూమి): భీమారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన నర్మెట సందీప్ 22 సంవత్సరాలు పోయిన నెల రాఖీ పండుగ నాడు తాగిన మైకంలో తన తల్లి ఆరోగ్యం బాగాలేదని జీవితం పై విరక్తితో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఈరోజు పదిన్నర గంటల ప్రాంతంలో హనుమకొండలోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయినాడు. మృతుడు తండ్రి సురేష్ పీర్యాదు మేరకు కేసు నమోదు చేసి హెడ్ కాన్స్టేబుల్ మాచర్ల.మరియు సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్



బాలానగర్ నవభూమి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని బాలనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు విచ్చేసిన మంత్రి కేటీఆర్ ను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో తాను చురుకైన పాత్ర పోషించే విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. ప్రజల పక్షాన ప్రతినిత్యం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించడం జరిగిందని వెల్లడించారు. పార్టీ పటిష్టతకు ప్రజల సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చినట్లు రమేష్ నాయక్ తెలిపారు.

## శ్రీరామ గణేష్ వద్ద అన్నదానం, కుంకుమ పూజ



చొప్పదండి,సెప్టెంబర్ 14 (నవభూమి): చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కుంకుమ పూజ, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరొద్దీన్ మాట్లాడుతూ శ్రీ రామ గణేష్ వద్ద కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం లో యంగ్ బాయ్స్ యూత్ సభ్యులు సంజీవ్, మంద చందు, కన్నయ్య, శేఖర్, రమేష్, కాజా, షాబీర్, శ్యామ్, మోహన్, కుమార్, శ్రీరామ్, యుగేందర్, అఖిల్, పవన్ కుమార్, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి సాంబయ్య పాల్గొన్నారు.

## బెక్కెం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం: డీఎస్పీ



చిన్నంబావి సెప్టెంబర్ 15 నవభూమి- చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వారు ప్రారంభించి మాట్లాడారు,, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రస్తుత సమాజంలో దొంగతనాలు, దాడులు పెరిగిపోయాయని.. నియంత్రించడంతో పాటు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని వెల్లడించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఎస్ఐ పబ్బతి రమేష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతుకమిటి అధ్యక్షుడు హనుమంతు, సభ్యులు బాలకిష్టయ్య, కాంతయ్య, రబ్బా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండది కృష్ణ , ఈదన్న యాదవ్ ,రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు

## వీపనగండ్ల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె.రాణి



వీపనగండ్ల సెప్టెంబర్ 15 నవభూమి- వీపనగండ్ల మండల నూతన ఎస్సైగా కే రాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని అదేవిధంగా పోలీస్ యంత్రాంగం కూడా ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిలో మీకు సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తారని ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తు వైపు తమ జీవితాన్ని మలుచుకోవాలని సలహా ఇచ్చారు. అలాగే మహిళల రక్షణ కోసం అన్ని వేళల పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని వారు తెలిపారు. గతంలో ఎస్సైగా పనిచేసిన నందికర్ మల్లకల్ మండలానికి బదిలీ అయ్యారు.

# మండల కేంద్రానికి నూతన ఎస్సై కే.రాణికి స్వాగతం పలికి సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**వీపనగండ్ల సెప్టెంబర్ 15 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రానికి శనివారం నాడు నూతన ఎస్సైగా కే.రాణి బాధ్యతలు చేపట్టడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాణి మాట్లాడుతూ,, ప్రజలకు శాంతి భద్రత కల్పించేందుకు పోలీసు శాఖ ముందుండి పనిచేస్తుందని యువకులు చెడు మార్గంలో పయనించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, మండలం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మహిళ ఎస్సైగా రావడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు,రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య,ఎస్.వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, చిన్నారెడ్డి, ధనుంజయ్, బస్వరాజ్ గౌడ్,మోహన్, సంగ్యం వెంకటయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితవాడలో గణేశునికి ప్రత్యేక పూజలు

## అన్నదానం ఏర్పాటు చేసిన మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు

**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి–** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు నేచుత్వంలో మొరంగపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కుల మతాలకతీతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు నిమజ్జనానికి ముందు రోజు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఇక్కడ సహజమని ఆయన అన్నారు నిమజ్జనం రోజున కూడా పులిహోర సరఫరా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమ లు వెంకటరెడ్డి నర్సింలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు





# సీఎల్పీ నాయకుల అరెస్ట్ సరికాదు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకాగూడెం మండలం రఘునాధ పాలెం వద్ద జరిగిన ఎన్కౌంటర్ పై విచారణకు వెళుతున్న పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కే .రవి , కుమారస్వామి, శిరీష తదితరులను 12 మంది బృందాన్ని మణుగూరు లో అరెస్ట్ చేయడాన్ని సిపిఐఎంల్ మాస్ లైన్ (ప్రజాపంథా)మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది, జిల్లా కేంద్రాలు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కులు 7వ గారంటీ అన్న ప్రభుత్వం , కనీసం విచారణకు కూడా హక్కుల సంఘం నాయకులను వెళ్లనివ్వక పోవడం అన్యాయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై సాగిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పరిపాలనకు ఇది ఒక నిదర్శనం భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన హక్కులను గౌరవిస్తామనే అధికారంలోకి వచ్చిన పాలకులు ఉల్లంగించడం సరికాదు.భూటకపు ఎన్కౌంటర్ల పేరుతో అక్రమ కేసులు నిర్బంధాలు, అక్రమ జైళ్లు ప్రజా ఉద్యమాలను ఆపలేవని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ గుర్తు చేస్తుంది. అక్రమంగా అరెస్టు చేసిన హక్కుల సంఘం నాయకులు కార్యకర్తలు విడుదల చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. విలేకరుల సమావేశంలో పాయ%శీ% చిన్న చంద్రన్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి, కొత్తపల్లి రవి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి.సిపిఐ(ఎంల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా డివిజన్ మండల నాయకులు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి యువసేన ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**నర్సాపూర్ నవభూమి:** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కొల్చారంలో చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం రోజున వినాయకుని ఏర్పాటు చేసి ప్రతిరోజు గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహిస్తామని అందులో భాగంగానే తొమ్మిది రోజులలో ఒక రోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు కార్యక్రమంలో చత్రపతి యువసేన సభ్యులు క్రాంతి కిరణ్ గౌడ్, దీక్షిత్ గౌడ్, సాకేత్, జస్వంత్, టి సాయికుమార్, పి సాయికుమార్, శ్రీధర్, విక్కీ, సాయి రెడ్డి, ప్రసాద్, సిహెచ్ ప్రేమ్, గ్రామస్తులు ముత్యం ప్రవీణ్ కుమార్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు పట్ల గ్రామస్థుల హర్షం

## ఎమ్మెల్యేకి అల్లాడి లింగారావు,వందనపు సత్యనారాయణ కృతజ్ఞతలు

**జూలురుపాడు,సెప్టెంబర్ 14 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి లింగా రావు,వందనపు సత్యనారాయణ లు శని వారం ఒక ప్రకటనలో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులకు హామీ ఇచ్చిన మేరకు నాయకుల విజ్ఞప్తి కి వెంటనే స్పందించి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలకు విద్యుత్ సమస్యలు తొలిగించి,రైతుల కు ఆపన్న హస్తం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ దండ గా వుండాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ముత్తినేని గోపి,పాతర్లపాటి సతీష్,మిరియాల కిరణ్ కుమార్ గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత




**కొత్తగూడెం సెప్టెంబర్ 14 నవభూమి ప్రతినిధి:** అన్నపురెడ్డిపల్లి మండలం యర్రగుంట గ్రామ సమీపంలోని సీతరామ కెనాల్ బ్రిడ్జి దగ్గర శనివారం మధ్యాహ్నం ఎస్ ఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా ట్రాక్టర్ లో రేషన్ బియ్యం రవాణా చేస్తుండగా షేక్ అజీమ్, కోరస రాజేష్ అను వారిని, సుమారు 25 క్వింటాల రేషన్ బియ్యం, ఒక బైక్ స్వాధీనం చేసుకొని రేషన్ డీలర్ మిడియం తులసమ్మపైన కూడా కేసు నమోదు చేసినారు

# గణపతి మండపాల్లో మంత్రి పొంగులేటి పూజలు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 14 :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట నాగమయి దయానంద్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాత్రి పట్టణ పరిధిలోని సింగరేణి క్వార్టర్స్ గణపతి మండపం, జూపల్లి కంటి ఆస్పత్రి రోడ్ గణేష్ మండపం తో పాటుగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి మండపాలతో పాటు ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కమిటీల నిర్వాహకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణపతి మండపాలు హైందవ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నట్లు ఉందన్నారు. హైందవ శక్తిని మేల్కొల్పటమే కాకుండా యువతలో ఐక్యతను గణపతి నవరాత్రుల ద్వారాకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గుండు ఉమ, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు గదే చెన్నకేశవరావు, గోలి శ్రీనివాసరెడ్డి ఐ ఎన్ టి యు సి నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మర్కోడు గ్రామంలో అన్నదాన కార్యక్రమం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 14 నవభూమి:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలో మర్కోడు గ్రామపంచాయతీ బోడ్రాయి సెంటర్ నందు ఏర్పాటు చేసిన మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. దాత బూర్ల రాంబాబు విజయ దంపతులు వారి మనవడు సిద్ధార్థ్ అరవ్ చే ప్రారంభించారు. గణనాధునికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, శ్రావణ్, నవజీవన్, నవీన్, చిరంజీవి, వెంకటకృష్ణ, సతీష్, రవి, వినయ్, వికాస్, నవీన్, వేణు, చరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

